# అరుణోదయ నాగన్నకు సుద్దాల అవార్డు

చిక్కడపల్లి,అక్టోబర్ 14: సుద్దాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కారాన్ని అరుణోద య నాగన్నకు ఈ నెల 19న ప్రదానం చేయనున్నట్టు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ తెలిపారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం ఈ కార్యక్రమ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రజాకవి సుద్దాల హనుమంతు జీవితాంతం పస్తులే ఆస్తిపాస్తులుగా నమ్మిన నిజమైన ప్రజాకవిగా పేర్కొన్నారు. నాగన్నకు పురస్కారంతో పాటు రూ.25వేల నగదు బహుమతిని కూడా అందజేస్తామని చెప్పారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేశ్, ఓయూ ప్రొఫెసర్ సూర్యాధనుంజయ్, ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, డాక్టర్ పోరెడ్డి రంగన్న తదితరలు హాజరవుతున్నట్టు తెలిపారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్రాధ్యక్షు డు భూపతి వెంకటేశ్వర్లు, తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి ఎన్.సోమయ్య, సుజావతి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ

# సాహితీ ఇన్‌ఫ్రా స్కాంపై ఈడీ విచారణ

- కంపెనీ ఎండీ లక్ష్మీనారాయణపై ప్రశ్నల వర్షం
- రూ.వందల కోట్లు ఎలా చేతులు మారాయని ఆరా

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): ప్రీ-లాంచ్‌ల పేరిట రూ.వేల కోట్ల మోసానికి పాల్పడిన సాహితీ ఇన్‌ఫ్రా కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు మొదలైంది. ఐదు రోజుల కస్టోడియల్ విచారణలో భాగంగా సోమవారం తొలి రోజు ఈడీ అధికారులు పలు ప్రశ్నలతో ఆ సంస్థ ఎండీ లక్ష్మీనారాయణను ఉక్కిరిబిక్కిరి చేసినట్టు సమాచారం. సాహితీ ఇన్‌ఫ్రా పేరుతో వందల మంది నుంచి భారీగా డబ్బులు ఎలా వసూలు చేశారు? ఆ సొమ్మును ఎలా చేతులు మార్చారు? ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏమేమి ఆస్తులు కొన్నారు? అనే అంశాలపై ఆరా తీసినట్టు తెలిసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఈడీ గత నెల 29న లక్ష్మీనారాయణను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రీ-లాంచ్‌ల పేరుతో సాహితీ ఇన్‌ఫ్రా సంస్థ దాదాపు 1,600 మంది కస్టమర్ల నుంచి రూ.2 వేల కోట్ల మేరకు వసూలు చేసినట్టు ప్రాథమికంగా గుర్తించిన దర్యాప్తు అధికారులు.. లక్ష్మీనారాయణ ఆర్థిక లావాదేవీలతోపాటు ఈ కుంభకోణంలో ఇంకెవరి పాత్ర ఉందన్న దానిపై ఆరా తీస్తున్నారు.

## గ్రామీణ రోడ్లకు రూ.1,377 కోట్లు

హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి రూ.1,377 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో 92 నియోజకవర్గాల్లో 1,323 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు నిర్మించనున్నారు. తొలి దశలో రూ.400 కోట్లు విడుదల చేయనున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించిన రూ.1,300 కోట్ల నిధులు విడుదల కాకపోవడంతో ఇప్పటికే మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. తమ పదవీ కాలం ముగిసినప్పటికీ గౌరవ వేతనాలను కూడా పూర్తిగా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, మంథని నియోజకవర్గంలో మానేరుపై రెండు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి 97.91కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# జానీ మాస్టర్‌కు చుక్కెదురు

### బెయిల్ నిరాకరించిన పోక్సో కోర్టు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, అక్టోబర్ 14 (నమస్తే తెలంగాణ): మైనర్‌పై లైంగిక దాడి కేసులో జానీ మాస్టర్‌కు చుక్కెదురైంది. రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు పోక్సో కోర్టు నిరాకరించింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్నందున బెయిల్ మంజూరు చేస్తే పోలీసుల దర్యాప్తుకు విఘాతం కలుగుతుందంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.


BLOCK BUSTER నేడే చూడండి



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15

BLOCKBUSTER HIT.. నేడే చూడండి





సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ (టికెట్ ధర: 175/-,110/-,50/-) 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం





సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BLOCK BUSTER నేడే చూడండి





దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

నేడే చూడండి BLOCK BUSTER HIT..



సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

THE BEST FAMILY ENTERTAINER
నేడే చూడండి





సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP